క్లుప్తంగా

లక్ష్యాలతో కూడిన విద్యను అభ్యసించాలి


మాట్లాడుతున్న సైకాలజిస్ట్ డా.ఏవీ రాజశేఖర్

సాలూరు: విద్యార్థులు లక్ష్యాలతో కూడిన విద్య నభ్యసించాలని సైకాలజిస్ట్ ఏవీ రాజశేఖర్ తెలిపారు. ఈ మేరకు శుక్రవారం పట్టణంలోని డబ్బివీధి ఎంహెచ్ పాఠశాల వద్ద పదవ తర గతి విద్యార్థులకు పరీక్షల సంసిద్ధత సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పరీక్షలంటే భయాన్ని విద్యార్థు లను విడనాడాలని సూచించారు. పరీక్షలు సమీపించిన నేపథ్యంలో ప్రణాళికాబద్ధంగా చదివి, పునశ్చరణ చేస్తుండాలని సూచించారు. పట్టుదలతో జీవితంలో ఉన్నతస్థాయికి ఎద గాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో హెచ్ ఎం సరోజిని, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

అపరాల కూడిక పనుల్లో రైతులు


లక్ష్మీపురంలో యంత్రంతో మినుముచేను నూర్పు చేస్తున్న వేతనదారులు

సీతానగరం: మండలంలోని మాగాణీ భూము ల్లో రైతులు సాగు చేసిన అపరాల పంటల్లో భాగంగా పెసర, మినుము పంటను కూడిక చేయడంలో రైతులు నిమగ్నమయ్యారు. మం డలంలోని లక్ష్మీపురం, వెంకటాపురం, బూర్జ, చెల్లన్నాయుడువలస గ్రామాల మడులలో వేతనదారులతో రైతులు తీయించిన పెసర, మినుము, ఉలవల చేను మడులలో కుప్పలు వేసి యంత్రాలతో నూర్పిండి చేయడంలో బిజీగా ఉన్నారు. అపరాల మొక్కలు ఏపుగా పెరిగిన సమయంలో (డిసెంబర్ నెలలో) కురిసిన వర్షాలు, ఇటీవల అపరాలపంట పూత దశలో ఉండగా కురిసిన దట్టమైన మంచు కార ణంగా తెగుళ్ల బారిన పడడంతో పంటదిగుబడి తగ్గిందని రైతులు వెంకటరమణ, అప్పల నాయుడు తెలిపారు.

మద్యం ఎమ్మార్పీకే విక్రయించాలి


మద్యం సీసాల స్టాకు రికార్డులను పరిశీలిస్తున్న ఎక్సైజ్ సీఐ డి.పద్మావతి

సీతానగరం: స్థానిక ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ సర్కిల్ పరిధిలో నిర్వహించే లైసెన్స్‌డ్ మద్యం వ్యాపారస్తులు సీసాలపై ఉన్న ధరలకే వాటిని విక్రయించాలని, కొనుగోలుదారులు నిర్దేశం చిన ధరకన్నా ఎక్కువ ఇచ్చి కొనుగోలు చేయ రాదని సీఐ డి.పద్మావతి అన్నారు. ఈ మేరకు బలిజిపేట, సీతానగరం, గరుగుబిల్లి మండ లాల్లో మద్యం షాపులను ఆమె శుక్రవారం తనిఖీచేసి సరుకు నిల్వలు, మద్యం సీసాలపై ఉన్నధరలు, విక్రయాల రికార్డులను అధికారు లు, సిబ్బంది సహకారంతో తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సీతానగరం మండలకేంద్రంలో ఆమె మాట్లాడుతూ అధిక ధరలకు మద్యం విక్రయిస్తే షాపుల నిర్వాహకులపై శాఖాపర మైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

మున్సిపల్ కమిషనర్‌గా సీహెచ్ వెంకటేశ్వర్లు

పార్వతీపురంటౌన్: పార్వతీపురం మున్సిపల్ కమిషనర్‌గా సీహెచ్ వెంకటేశ్వర్లును నియ మిస్తూ ప్రభుత్వం శుక్రవారం ఉత్తర్వులు జారీచేసింది. ఇప్పటివరకు ఆయన వేకెన్సీ పోస్టింగ్‌లో ఉన్నారు. ప్రస్తుత మున్సిపల్ కమిషనర్ సీహెచ్ శాంతికుమారి దీర్ఘకాలిక సెలవులో ఉండంతో ఆమెను డైరెక్టర్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్‌కు రిపోర్ట్ చేయాలం టూ ప్రభుత్వం ఉత్తర్వుల్లో పేర్కొంది.

ఆస్తి పన్ను వసూలు వేగవంతం చేయండి


సమీక్ష నిర్వహిస్తున్న కమిషనర్ సర్వేశ్వరరావు

పాలకొండ: ఆస్తి పన్ను వసూలు వేగవంతం చేయా లని నగర పంచాయతీ కమిషనర్ ఎస్.సర్వేశ్వరరా వు ఆదేశించారు. శుక్రవారం స్థానిక నగర పంచా యతీలో సచివాలయ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. లక్ష్యం మేరకు ఆస్తి పన్నుతో పాటు కుళాయి పన్నులు వసూలు చేయాలని తెలిపారు. సచివాలయాల సిబ్బంది వార్డులో పర్యటించి ప్రజలకు అవగా హన కలిగించాలని తెలిపారు. మార్చి 30 నాటికి శతశాతం పన్నులు వసూలు చేయాలని ఆదేశించారు.

వ్యక్తి అరెస్ట్

సీతంపేట: మండలంలోని అక్కన్నగూడలో 20 లీటర్ల సారాతో ఒకరిని అదుపులోకి తీసుకు న్నట్లు ఎస్సై వై. అమ్మన్నరావు శుక్రవారం తెలి పారు. నిందితుడిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు.

తప్పని ట్రాఫిక్ కష్టాలు

పార్వతీపురం రూరల్:

పట్టణాల్లో ఉండే ట్రాఫిక్ కష్టాలు గ్రామాలను కూడా తాకాయి. దీంతో రాకపోకలు చేసేందుకు వాహన చోదకులు, స్థానికులు నిత్యం ఇబ్బందు లను ఎదుర్కొంటున్నారు. మండలం పరిధిలోని వెంకంపేట, చినబొండపల్లి, ఎమ్మార్‌నగరం గ్రామా ల్లో అంతర్‌రాష్ట్ర రహదారిని గ్రామాల మధ్యనుంచే నిర్మించారు. దీంతో నిత్యం భారీ వాహనాలు, ఆర్టీసీ బస్సులు రాకపోకలు చేస్తుంటాయి. ఒక్కో సారి గంటల తరబడి ట్రాఫిక్ జామ్ అయి ఇబ్బం దులను ఎదుర్కొంటున్నారు.

ఇదిలా ఉండగా రహదారి పరిధిలో పలు చోట్ల భారీగా గోతులు పడడంతో వాహన చోదకులు మరింత ఇబ్బందులకు గురవుతున్నారు. గోతులను తప్పించడానికి చేసే ప్రయత్నంలో ఒక్కోసారి ప్రమాదాలు జరుగుతున్నాయి. ట్రాఫిక్‌ను నియం త్రించేందుకు అధికారులు చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.


అంతర్‌రాష్ట్ర రహదారిలో ట్రాఫిక్‌లో ఇరుకున్న వాహనాలు

మాజీ ఎమ్మెల్యే జోగారావుకు సత్కారం


మాజీ ఎమ్మెల్యే అలజంగి జోగారావును సత్కరిస్తున్న మండల, పట్టణ అధ్యక్షులు

పార్వతీపురంటౌన్: వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాలతో ఇటీవల పార్వ తీపురం నియోజకవర్గానికి పట్టణ, మండల అధ్య క్షులుగా నియమితులైన వారు శుక్రవారం మాజీ ఎమ్మెల్యే జోగారావును సత్కరించారు. పార్టీకి సేవ చేసుకునే గొప్ప అవకాశం మళ్లీ కల్పించిన అధ్య క్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి, మాజీ ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. ఈ సందర్భం గా మాజీ ఎమ్మెల్యే జోగారావు మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. పునర్నియమితులైన వారందరికీ పేరుపేరునా శుభాకాంక్షలు తెలియజేస్తూ పార్టీ కష్ట కాలంలో పనిచేసిన వారికే భవిష్యత్తులో మంచి గౌరవం లభిస్తుందన్నారు. ఆయా మండలాలు పట్టణంలో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు మీరంతా శక్తివంచన లేని కృషి చేస్తూ మళ్లీ అధినేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా చేసేం త వరకు ప్రజాక్షేత్రంలో విశ్రమించని పోరాటం చేయడానికి అందరూ సంయుక్తమై పార్టీ కేడర్‌ను కలుపుకుని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పార్వతీపురం పట్టణ వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు కొండపల్లి బాలకృష్ణ, మండలం అధ్య క్షుడు బొమ్మి రమేష్, సీతానగరం మండల పార్టీ అధ్యక్షుడు బొంగు చిట్టి రాజు, బలిజిపేట మండల పార్టీ అధ్యక్షుడు పాలవలస మురళీకృష్ణ, పార్టీ నాయకులు బలగ నాగేశ్వరరావు, మజ్జి శేఖర్, వైస్ ఎంపీపీలు సిద్ధా జగన్నాథరావు, బంకురు రవి, మాజీ ఆత్మ చైర్మన్ యాండ్రాపు తిరుపతిరావు, ఎం పీటీసీ బడే రామారావు, నాయకులు వాసుదేవ రావు, వెంకట్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

డ్రైవర్ల పైనే ప్రయాణికుల భద్రత

పార్వతీపురంటౌన్: ప్రయాణికుల భద్రత డ్రైవర్ల పైనే ఆధారపడి ఉందని ఏఎంవీఐ ఎస్ రమేష్ కుమార్ అన్నారు. రహదారి భద్రతా మాసోత్స వాల్లో భాగంగా శుక్రవారం పార్వతీపురం ఆర్టీసీ డిపోలో ఆర్‌టీసీ డ్రైవర్స్, కండక్టర్స్, సిబ్బందికి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ట్రాఫిక్ సిగ్నల్స్ పాటించాలని చెబుతూ రహదారి ప్రమాదాలపై అవగాహ కల్పించామన్నారు. బస్సులు ఓవర్ స్పీడ్ గా నడపరాదని, మద్యం తాగి, సెల్‌ఫోన్ మాట్లా డుతూ వాహనం నడపరాదని సూచించారు. ప్రమా దాలు జరిగినప్పుడు గుడ్ సమరటిన్-గోల్డెన్ హవర్ గురించి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. రోడ్ మలుపులలో డ్రైవ్ చేసేటప్పుడు జాగ్రత్తలు పాటించాలని చెప్పారు. ప్రతి 6 మాసా లకు ఒకసారి కంటి, ఆరోగ్య పరీక్షలు చేసు కోవాలని సూచించారు.

ఎవరైనా అనుమానితులు మాదకద్రవ్యాలను బస్సులలో రవాణా చేసినట్లయితే వారిని గుర్తించి సంబంధిత పోలీస్ స్టేషన్లలో తెలియజేయాలని కోరారు. కార్యక్రమంలో ఏఎంవీఐలు ఎ.వరప్ర సాద్, మెడికల్ ఆఫీసర్ డా.పి నారాయణ రావు, పార్వతీపురం ఆర్టీసీ డిపో మేనేజర్ ఈఎస్‌కె.దుర్గ, తదితరులు పాల్గొన్నారు.

నులి పురుగుల నివారణ కార్యక్రమం విజయవంతం చేయాలి


నులిపురుగుల నివారణ వాల్‌పోస్టర్ విడుదల చేస్తున్న అధికారులు

మక్కువ: ఈనెల 10వ తేదీన చేపట్టనున్న నులి పురుగుల నివారణ దినం కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని ఎంపీడీవో డిడి. స్వరూప రాణి కోరారు. ఈ మేరకు స్థానిక మండల పరిషత్ కార్యా లయంలో శుక్రవారం ఆమె నులిపురుగుల నివార ణ వాల్‌పోస్టర్‌ను ఎంఈఓ పెంట సత్యనారాయణ, వైద్యాధికారి హరికృష్ణలతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ఈనెల 10వ తేదీన 19 సంవత్సరాల లోపు పిల్లలకు, కిశోరీ బాలికలకు ఆల్బెండజోల్ 400 మిల్లీగ్రాముల మాత్రను పంపిణీ చేయాలని సూచించారు. మండ లంలోని అన్ని పాఠశాలలు, కళాశాల, అంగన్వాడీ కేంద్రాలలో మాత్రలు అందుబాటులో ఉంటాయ న్నారు. అలాగే మిగిలిన పిల్లలకు ఈనెల 17వ తేదీన పంపిణీ చేయాలని చెప్పారు.

సైనికుల్లా పనిచేయాలి


గంగాపురంలో నాయకులతో సమీక్షిస్తున్న మాజీ ఎమ్మెల్యే అలజంగి జోగారావు

పార్వతీపురం రూరల్: వైఎస్సార్‌సీపీ బలోపేతానికి ప్రతి కార్యకర్త, అభిమాని సైనికుల్లా పనిచేయాలని మాజీ ఎమ్మెల్యే అలజంగి జోగారావు పిలుపు నిచ్చారు. ఈ మేరకు శుక్రవారం ఆయన మండలం లోని గంగాపురం, హిందూపురం గ్రామాల్లో పర్య టించి కార్యకర్తలు, అభిమానులు, నాయకులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ వైఎస్సార్‌సీపీ అధినేత జగన్‌మోహన్ రెడ్డి పిలుపు మేరకు ప్రతి కార్యకర్త అంకిత భావంతో పనిచేసి పార్టీ పురోగతికి దోహదపడాలని కోరారు. అధికారం లేదని ఏ ఒక్కరూ నైరాశ్యం చెందవద్దని స్పష్టం చేశారు. కార్యక్రమంలో నాయకులు మజ్జి శేఖర్, యాండ్రాపు తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

బంద్‌కు సీపీఎం మద్దతు


సమావేశంలో మాట్లాడుతున్న సీపీఎం జిల్లా కార్యదర్శి ఎ. గంగునాయుడు

పార్వతీపురంటౌన్: స్పీకర్ అయ్యన్నపాత్రుడు 1/70 చట్టాన్ని సవరణ చేయాలని చేసిన వాఖ్యలపై ఈనెల 11, 12 తేదీల్లో నిర్వహించే ఆదివాసీ గిరిజన సంఘాల ఏజెన్సీ బంద్‌కు సీపీఎం సంపూర్ణ మద్దతు ఇస్తుందని ఆపార్టీ జిల్లా కార్యదర్శి ఎ. గంగునాయుడు పేర్కొ న్నారు. ఈ మేరకు శుక్రవారం ఆయన స్థానిక సుందరయ్య భవనంలో విలేకరులతో మాట్లా డుతూ ఏజెన్సీ ప్రాంతాన్ని కార్పొరేట్లకు అప్పజె ప్పేందుకు కూటమి ప్రభుత్వం పన్నాగం పన్ను తోందని ఆరోపించారు. దీనివల్ల గిరిజనులు పూర్తిగా నష్టపోయే అవకాశం ఉందని ఆం దోళన వ్యక్తం చేశారు. స్పీకర్ అయ్యన్న మాటలకు ప్రభుత్వానికి సంబంధం లేదని ప్రక టన చేసేంతవరకు ఆందోళన ఉధృతం చేస్తా మని స్పష్టం చేశారు. గిరిజన హక్కులను కాపా డతామని అటవీ ప్రాంతంలోకి కార్పొరేట్లను అనుమతించబోమని పార్లమెంట్‌లో బీజేపీ ప్రకటించాలని కోరారు. కార్యక్రమంలో ఆపార్టీ నాయకులు జీవీ రమణ, బీవీ రమణ, వి.ఇం దిర తదితరులు పాల్గొన్నారు.

నిర్ణీత వ్యవధిలోగా రెవెన్యూ సేవలు

● కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్


ఇంజనీరింగ్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్

జియ్యమ్మవలస: ప్రజలకు అవసరమైన రెవెన్యూ సంబంధిత సేవలను పెండింగ్‌లో ఉం చకుండా నిర్ణీత వ్యవధిలోగా అందించాలని కలెక్టర్ ఎ.శ్యామ్‌ప్రసాద్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. మండల కేంద్రంలోని రెవెన్యూ తహసీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మ్యుటేషన్ల పరిష్కా రం, రెవెన్యూ రికార్డుల నిర్వహణ, తదితర అం శాలను క్షుణ్ణంగా పరిశీలించారు. పనితీరు పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవన్నారు. వచ్చే వేసవిని దృష్టిలో పెట్టుకుని నీటి ఎద్దడి సమస్య రాకుండా ముందస్తుగా గ్రామాల్లో తాగునీటి బోరుబావుల పనితీరు పరిశీలించాలని.. జలజీ వన్ మిషన్ కింద చేపడుతున్న ఇంటింటికి తాగునీటి కుళాయిల పనులను వేగవంతం చేయాలని గ్రామీణ నీటి సరఫరా అధికారు లను ఆదేశించారు.

అనంతరం మండలంలోని శిఖబడి నుంచి లోతువానివలస వలస వరకు సుమారు ఒక కోటీ 40 లక్షల రూపాయలతో ఏర్పాటు చేయా ల్సిన రోడ్డు పనులు మొదలుపెట్టకపోవడంతో పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఇన్ చార్జ్ తహసీల్దార్ రెడ్డి పకీరు, ఎంపీడీఓ ఎస్. రమేష్, పంచాయతీరాజ్ జేఈ ఎం. పార్థ సారథి, గ్రామ సచివాలయ సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

మా నోట్లో మట్టికొట్టొద్దు..

● ఇటుకల తయారీకి మట్టి తీసుకెళ్తే ట్యాక్స్ కట్టాలా..?
● కూటమి ప్రభుత్వం తీరుపై మండిపడ్డ ఇటుక తయారీ కార్మికులు


వీరఘట్టం మండలంలో సమావేశమైన ఇటుకల తయారీ కార్మికులు

వీరఘట్టం:

మట్టిని నమ్ముకుని బతుకుతున్నామే తప్ప... ఆ మట్టిని అమ్ముకుని బతకడం లేదని ఇటుకల తయారీ కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇటుకల తయారీకి కావాల్సిన మట్టిని తెలిసిన రైతు పొలాల్లో తవ్వుకుని తీసుకెళ్తుంటే మైనింగ్ అధికారు లు అడ్డుకోవడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఈ మేరకు మండలంలోని చిట్టిపులివ లస మామిడితోటలో ఇటుక తయారీ కార్మికులు శుక్రవారం సమావేశమయ్యారు. 1076 జీఓ ప్రకా రం ఇటుకల తయారీకి తీసుకెళ్లే మట్టికి ఎటువంటి పన్ను చెల్లించనవసరం లేదని పలువురు తెలిపారు. తాము ఇటుకలు తయారు చేయడం వల్ల మరో 25 కుటుంబాలకు ఉపాధి కల్పిస్తున్నామని, అటువంటి తమపై మైనింగ్ అధికారులు దాడులు చేపట్టి పన్ను పేరిట వేధిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పొలం నుంచి ట్రాక్టర్ మట్టి తీసుకురావడానికి 700 రూపాయలు ఖర్చవుతుంటే.. మైనింగ్ అధికా రులు 310 రూపాయల చాలానా కట్టమనడం ఎం తవరకు న్యాయమని ప్రశ్నించారు. ప్రభుత్వం స్పం దించి మట్టిపై పన్నును రద్దు చేయాలని కోరారు.

ఇదీ పరిస్థితి....

జిల్లాలోని 15 మండలాల్లో సుమారు 300 ఇటుక బట్టీలున్నాయి. ఒక్కో బట్టీలో సుమారు 20 కుటుం బాలు పనిచేస్తున్నాయి. ప్రతి ఏటా వేసవిలో ఖాళీగా ఉన్న పొలాల్లో మట్టిని తవ్వి ఇటుకల తయారీ కోసం తరలిస్తుంటారు. మట్టి తీసుకువె ళ్తున్నందుకు రైతుకు డబ్బులివ్వకపోయినా, రవా ణా చార్జీల కిందట 700 రూపాయల వరకు ఖర్చవుతుంటుంది. అయితే ప్రతి ట్రాక్టర్‌కు 310 రూపాయల చలానా కట్టాలని మైనింగ్ అధికారులు ఒత్తిడి చేస్తుండడంపై తయారీదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

50 కుటుంబాలు బతుకుతున్నాం..



మా ఊరులో 50 కుటుం బాలకు చెందిన వారంతా 80 ఇటుక బట్టీలను నిర్వహిస్తున్నాం. మాతో పాటు మరో 200 మంది కూలీలు ఇటుకల తయారీకి వస్తున్నారు. మేమంతా ఇటుకల తయారీపైనే ఆధారపడి జీవిస్తున్నాం. ఇటుకల తయారీకి కావాల్సిన మట్టి ట్రాక్టర్‌కు పన్ను కట్టమంటు న్నారు. ఇలాగైతే మాకు ఇటుకల తయారీ గిట్టు బాటు కాదు.

– టి.శ్రీనివాసరావు, సీతానగరం

ప్రభుత్వమే ఉద్యోగ నియామకాలు చేపట్టాలి


మాట్లాడుతున్న నాయకులు

సాలూరు: ప్రభుత్వమే ఉద్యోగ నియామకాల ప్రక్రియ నేరుగా చేపట్టాలని, నియామక ప్రక్రి యను ప్రైవేట్ ఏజెన్సీలకు అప్పగించరాదని ఏపీ స్టేట్ గవర్నమెంట్ కాంట్రాక్ట్ అండ్ అవుట్‌సోర్సింగ్ ఎంప్లాయీస్, టీచర్ అండ్ వర్కర్స్ జేఏసీ చైర్మన్ నాగేశ్వరరావు, కో చైర్మన్ కాంతారావు, మున్సిపల్ ఎంప్లాయీస్ యూనియన్ గౌరవాధ్యక్షుడు ఎన్వై నాయుడు అన్నారు. ఈ మేరకు శుక్రవారం పట్టణం లో వారు మాట్లాడుతూ, ప్రభుత్వ శాఖలు, వివిధ విభాగాల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను ప్రైవేట్ ఏజె న్సీల ద్వారా భర్తీ చేయాలని రాష్ట్ర మంత్రి మం డలి తీసుకున్న నిర్ణయాన్ని ఉపసంహరించు కోవాలని డిమాండ్ చేశారు. ప్రైవేట్ ఏజెన్సీల ద్వారా నియామకాలు జరిపితే పారదర్శకత లోపించి నిజమైన మెరిట్ ఉన్న అభ్యర్థులకు అన్యాయం జరుగుతుందని ఆందోళన వెలిబుచ్చారు. రాజకీయ, ఇతర అనైతిక ప్రభావం పెరుగుతుందని, రూల్ ఆఫ్ రిజర్వేషన్ సరిగ్గా అమ లు కాదని అసంతృప్తి వ్యక్తం చేశారు.

సుమిత్రాపురం సర్పంచ్‌కు పరామర్శ


సర్పంచ్‌తో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే అలజంగి జోగారావు

సీతానగరం: మండలంలోని సుమిత్రాపురం గ్రామా నికి చెందిన వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు, సర్పంచ్ భర్త బొత్స ఉమామహేశ్వరరావును మాజీ ఎమ్మెల్యే అలజంగి జోగారావుతో కలిసి పార్టీ సీనియర్ నాయకులు శుక్రవారం పరామర్శించారు. ఉమామహేశ్వరరావు కొన్ని వారాలుగా అనారోగ్య సమస్యతో బాధపడుతున్న విషయాన్ని మండల నాయకుల ద్వారా తెలుసుకున్న వైఎస్సార్‌సీపీ మాజీ ఎమ్మెల్యే అలజంగి జోగారావు, ఎంపీపీ బి.ర మణమ్మ, జెడ్పీటీసీ ఎం.బాబ్జీ, పార్టీ మండల అధ్య క్షుడు బి చిట్టిరాజు సుమిత్రాపురం గ్రామానికి వెళ్లి సర్పంచ్ నందిని, భర్త ఉమామహేశ్వరరావు కుటుంబాన్ని పరామర్శించారు.

ఈ మేరకు మాజీ ఎమ్మెల్యే అలజంగి జోగారావు మాట్లాడుతూ ఆరోగ్యం కుదుట పడినం తవరకూ మెరుగైన వైద్య సేవలు పొందాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా పార్టీ ఉపాధ్య క్షులు బలగ శ్రీరాములు నాయుడు, పార్టీసీనియర్ నాయకులు ఆర్‌వీ పార్థసారథి, బూర్జ సర్పంచ్ గుజ్జల దాసు, విద్యుత్ ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్రనాయకుడు బలగ సాయికృష్ణ, రాష్ట్ర బీసీ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ ఎస్ తిరుపతిరావు, సీతానగరం, పార్వతీపురం మండలాలకు చెందిన పలువురు ముఖ్యనాయకులు, కార్యకర్తలు తదితరు లు పాల్గొన్నారు.

వేతనదారులకు పనికి తగిన వేతనం


అంటిపేటలో వేతనదారుల మస్తరు రికార్డులను పరిశీలిస్తున్న ఎంపీడీఓ త్రివిక్రమరావు

సీతానగరం: మండలంలోని గ్రామాల్లో ఉపా ధిహామీ పథకం ద్వారా పనులు చేస్తున్న వేతన దారులు నిర్దేశించిన పని చేయడంతోనే గిట్టు బాటు వేతనం వస్తుందని ఎంపీడీఓ పి.త్రివిక్రమ రావు అన్నారు. ఈ మేరకు అంటిపేట రాజినాయు డుచెరువులో ఉపాధి వేతనదారులు చేస్తున్న పను లను ఆయన శుక్రవారం పరిశీలించి వేతనం గిట్టు బాటు, వేతనదారుల హాజరును పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉపాధి పనుల్లో పాల్గొనే వారంతా విధిగా నిర్దేశించిన సమయం లోగా మేట్‌లతో మస్తరు వేయించుకోవాలని సూచించారు. రాజినాయుడు చెరువులో పనికి 117 మంది వేతన దారులు హాజరుకావలసి ఉండగా 70 మంది వేతనదారులు పాల్గొన్నట్లు గుర్తించినట్లు చెప్పారు. ఉపాధి పనులు కావలసిన వారికి జాబ్ కార్డు సమర్పిస్తే పనికల్పించనున్నట్లు తెలియజే శారు. అనంతరం చెల్లనాయుడు వలస, లక్ష్మీపురం గ్రామాల్లో జరుగుతున్న ఉపాధి హామీ పనులను పరిశీలించారు. కార్యక్రమంలో క్షేత్ర సహాయకులు, మేట్‌లు పాల్గొన్నారు.

గిరిజన మహిళలపై ఒడిశా సీఎం వ్యాఖ్యలకు ఖండన



నిరసన తెలుపుతున్న ఐద్వా నాయకురాళ్లు, మహిళలు

సాలూరు: ఒడిశా రాష్ట్ర సీఎం మోహన్ చరణ్ మఝి గిరిజన మహిళల పట్ల చేసిన వ్యాఖ్యలను ఖండిస్తు న్నామని, వెంటనే ఆ వ్యాఖ్యలను వెనక్కి తీసు కోవాలని ఐద్వా నాయకురాలు స్వప్న డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం సాలూరు పట్టణం లో నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఒడిశా సీఎం గిరిజన స్త్రీల పట్ల మాట్లాడిన అవమానకర మాటలను ఖండిస్తూ, ఈ నిరసన తెలియజేస్తున్నామన్నారు. గిరిజన మహి ళలు అందంగా ఉండరని, నల్లగా ఉంటారని అవ మానకరంగా మాట్లాడడం బీజేపీకి కొత్తేమీ కాదని ఇది బీజేపీ నైజాన్ని తెలియజేస్తోందని విమర్శిం చారు. ఒడిశా సీఎం వెంటనే తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని లేకుంటే ఆందోళన చేపడ తామని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకు రాళ్లు కౌసల్య, ఆదిలక్ష్మి, రాములమ్మ పాల్గొన్నారు.

రక్తహీనత నివారణకు డీవార్మింగ్


డీవార్మింగ్‌డే వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ జగన్‌మోహన్‌రావు

పార్వతీపురం రూరల్: రక్తహీనత, పోషకాహార లోపం నివారణకు, విద్యార్థుల్లో ఆరోగ్యాన్ని మెరు గుపరిచేందుకు డీవార్మింగ్ కార్యక్రమం ఎంతో దోహదం చేస్తుందని వైద్య ఆరోగ్యశాఖ జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ టి.జగన్‌మోహన్‌రావు పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం ఆయన మండ లంలోని నర్సిపురం జెడ్పీ ఉన్నత పాఠశాలలో డీవార్మింగ్ డే కార్యక్ర మంపై వైద్యసిబ్బంది, అంగన్వాడీ, విద్యాశాఖ సిబ్బందితో కలిసి అవ గాహన నిర్వహించారు. ఈ సందర్భంగా డీవార్మింగ్‌డే వాల్‌పోస్ట ర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 10న నిర్వహించనున్న డీవార్మింగ్‌డే కార్యక్ర మంలో 19ఏళ్ల లోపు ఉన్న విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు వేయనున్నట్లు తెలిపారు. ఆల్బెండ జోల్ మాత్రలు చిన్నా రులు, విద్యార్థులతో వేయించేటప్పుడు సిబ్బంది పర్యవేక్షిం చాలని సూచించారు. పిల్లల్లో పలు రకాల వ్యాధుల నివారణకు ఆల్బెండజోల్ మాత్ర ఎంతో సహాయ కారిగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో ప్రధా నోపాధ్యాయుడు ఎం.వెంకటనాయుడు, ఎం. బాల కృష్ణ, యోగీశ్వరరెడ్డి, వైద్యసిబ్బంది రాజేశ్వరీ, కృష్ణ వేణి, అంగన్వాడీ సిబ్బంది విజయలక్ష్మి, సుంద రమ్మ తదితరులు పాల్గొన్నారు.